క్లుప్తంగా

తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు



మాట్లాడుతున్న ఎంపీడీఓ స్వరూపారాణి

హిరమండలం: వేసవిని దృష్టిలో ఉంచుకుని మండలంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా సంబంధిత అధికారులు ద్వారా ముందస్తు చర్యలు చేపట్టి చర్యలు తీసుకుంటున్నామని ఎంపీడీఓ డీడీ స్వరూపరాణి తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోని ఎంపీపీ మందిరంలో ఎంపీపీ తూలుగు మేనక అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఎన్నికల కోడ్ ఉన్నందున సమావేశంలో ఎటువంటి అంశాలపై చర్చలు జరపడం లేదని ఎంపీడీఓ అన్నారు. ఏమైనా సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే వాటిని సంబంధిత అధికారుల ద్వారా పరిష్కారిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు పొగిరి బుచ్చిబాబు, వైస్ ఎంపీపీ సవర వైకుంఠరావు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా రామయ్య సంబరాలు



రామయ్యకు పూజలు నిర్వహిస్తున్న తమ్మినేని వాణీసీతారాం

బూర్జ: మండలంలోని ఉప్పినివలస గ్రామ పంచాయతీ జంగాలపేటలో శనివారం నిర్వహించిన రామయ్య సంబరాలలో స్పీకర్ తమ్మినేని సీతారాం సతీమణి, తొగరాం గ్రామ సర్పంచ్ తమ్మినేని వాణీసీతారాం పాల్గొన్నారు. గ్రామస్తుల కోరిక మేరకు పూజల్లో పాల్గొని మొక్కులు తీర్చారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండేలా చూడాలని రామయ్యను వేడుకున్నారు. వైస్ఎంపీపీ కరణం కృష్ణమూర్తి నాయుడు, ఉప సర్పంచ్ కరణం అనిల్ కుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

ఆమదాలవలస: ఆమదాలవలస నియోజకవర్గానికి సంబంధించి తొలిరోజు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ శనివారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రశాంతంగా జరిగిందని ఆర్‌ఓ ఎం.నవీన్ తెలిపారు. ఈ ఓటింగ్‌లో 988 మంది ఉద్యోగులు ఓటు హక్కు వినియోగించుకున్నారని చెప్పారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లును ఆర్వో ఆధ్వర్యంలో అదే కళాశాలలో గల స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచారు.

ఓటర్ స్లిప్పుల పంపిణీ

హిరమండలం: ఈ నెల 13వ తేదీన నిర్వహించనున్న లోక్‌సభ, శాసనసభ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు హిరమండలంలో ఓటర్లుకు బూత్ లెవల్ ఆఫీసర్లు ఓటరు స్లిప్పులను అందిస్తున్నారు. ఓటరు పేరు, పోలింగ్ కేంద్రం, పోలింగ్ తేదీ వివరాలున్న ఓటరు స్లిప్‌లను శనివారం ఇంటింటికీ పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ ఓటరు స్లిప్పుతోపాటు ఆధార్ కార్డు తీసుకువచ్చి ఓటు హక్కును వినియోగించుకోవాలని బీఎల్‌ఓలు తెలిపారు.

అక్రమంగా పశువుల తరలింపు



పట్టుబడిన పశువులు

కొత్తూరు: మండలంలో కర్లెమ్మ వద్ద వ్యాన్‌పై అక్రమంగా తరలిస్తున్న 11 పశువులను స్థానిక ఎస్‌ఐ ఎం.ఎ.అహమ్మద్ శనివారం పట్టుకున్నారు. గుణుపూర్ నుంచి విజయనగరం జిల్లా గుర్ల గ్రామానికి చెందిన వెంకటరావుతోపాటు మరో వ్యక్తి పశువులను తరలిస్తున్నారని అన్నారు. వీరిపై కేసు నమోదు చేశామన్నారు. పశువులను బారువ గోశాలకు తరలించామన్నారు.

ప్రజాసంక్షేమమే వైఎస్సార్‌సీపీ అజెండా



ఆమదాలవలస రూరల్: కొత్తవలసలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న తమ్మినేని సీతారాం

- ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థులు తమ్మినేని సీతారాం, రెడ్డి శాంతి

ప్రచార పర్వం



ఆమదాలవలస రూరల్: సిరిసింపేటలో మాట్లాడుతున్న తమ్మినేని సీతారాం



ఆమదాలవలస రూరల్: నిమ్మతొర్లాడలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న తమ్మినేని సీతారాం

ఆమదాలవలస రూరల్: ప్రజా సంక్షేమం కోసం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ గెలిపించుకోవాలని ఆమదాలవలస వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని కొత్తవలస, నిమ్మతొర్లాడ, సిరిసింపేట, బుడితిపేట, చేపానపేట, కొరపాం, జీకేవలస గ్రామాల్లో శనివారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమాన్ని గడప వద్దకు తీసుకువచ్చిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలన్నారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. సీఎం జగనన్న ప్రజల గుండెల్లో నిలిచిపోయారని, సంక్షేమం కోసం జగన్‌కు అండగా నిలవాలన్నారు. మండల ప్రత్యేకాహ్వానితుడు తమ్మినేని శ్రీరామ్మూర్తి, జెడ్పీటీసీ సభ్యుడు బెండి గోవిందరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు గురుగుబెల్లి శ్రీనివాసరావు, సర్పంచ్‌లు మెట్ట ఆనందరావు, సోమరాజు తేజేశ్వరరావు, వైస్ సర్పంచ్ గురుగుబెల్లి అప్పలనాయుడు, వైస్ ఎంపీపీ సోమరాజు జగన్నాధం, ఎంపీటీసీ కూటికుప్పల సన్యాసిరావు, పార్టీ సీనియర్ నాయకులు కోట గోవిందరావు, కోట వెంకటరమణ, చేపాన కృష్ణ, బగ్గు కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పాతపట్నం: ప్రజాసంక్షేమమే వైఎస్సార్‌సీపీ అజెండా అని పాతపట్నం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రెడ్డి శాంతి అన్నారు. మండలంలోని అంతరాబ, చంగుడి, సరాలి గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనుల వద్దకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుల, మత, రాజకీయాలకు అతీతంగా అర్హతే ప్రమాణికంగా సంక్షేమ పథకాలను అందించిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానిదేనన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంగా చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పేరాడ తిలక్‌ను అత్యధిక మెజారీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు లింగాల ఉషారాణి, పార్టీ మండల అధ్యక్షుడు ఎస్.ప్రదీప్, పార్టీ నాయకులు పడాల గోపి, రాము, బాలరాజు, సి.హెచ్.త్రినాథరావు, రాజు, పోలాకి రేణుక, కుప్పిలి జానకమ్మ, వరదరాజులు, సర్పంచ్‌లు, ఎంపీటీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆమదాలవలస రూరల్: ఆమదాలవలస వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తమ్మినేని సీతారాంకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మండల ప్రత్యేకాహ్వానితుడు తమ్మినేని శ్రీరామ్మూర్తి, జెడ్పీటీసీ సభ్యుడు బెండి గోవిందరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు గురుగుబెల్లి శ్రీనివాసరావు కోరారు. మండలంలో కొత్తరోడ్, గోపీనగర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ గురుగుబెల్లి నీలారావు, పార్టీ నాయకులు తాండ్ర గోవిందరావు, బెండి రమణమూర్తి, మొదలవలస జానకిరామ్, పొన్నాడ రాము, గురుగుబెల్లి నవీన్ పాల్గొన్నారు.

బూర్జ: ప్రస్తుతం అన్ని వర్గాల ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరొసారి సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని గెలిపించాలని వైఎస్సార్ సీపీ మండల నాయకులు అన్నారు. మండలంలోని అడ్డూరిపేట, మసానపుట్టి, జె.వి.పురం, జంగాలపాడు, బొడ్లపాడు తదితర గిరిజన గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఆమదాలవలస నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి తమ్మినేని సీతారాంను, శ్రీకాకుళం ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్‌ను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు బెజ్జిపురపు రామారావు, మండల ప్రత్యేక ఆహ్వానితుడు కర్నేన నాగేశ్వరరావు, పార్టీ మండల అధ్యక్షుడు, ఏపీ టిడ్కో డైరెక్టర్ ఖండాపు గోవిందరావు, వైస్ ఎంపీపీలు బుడుమూరు సూర్యారావు, కరణం కృష్ణమూర్తినాయుడు, మండల సచివాలయ కో ఆర్డినేటర్ గుమ్మడి రాంబాబు, డీసీఎంఎస్ డైరెక్టర్ జల్లు బలరాం నాయుడు, పీఏసీఎస్ చైర్మన్ బగాది నారాయణమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి ఇసాయి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

ఎల్.ఎన్.పేట: అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు ఇచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి తనయుడు ఓంశ్రీకృష్ణ అన్నారు. మండలంలోని మురగడలోవ, జంబాడ, సూదిరాయిగూడ, మల్లికార్జునపురం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. గ్రామ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి లబ్ధిదారుల ఇంటి వద్దకు నేరుగా పథకాలను అందించిన ఘనత జగనన్నకు దక్కిందన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్‌ల కుట్రలతో గత రెండు నెలలుగా పింఛన్ డబ్బులు తీసుకునేందుకు అవ్వాతాతలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. చంద్రబాబు, పవన్ లాంటి నాయకులకు రానున్న ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. పార్టీ నాయకులు రెడ్డి రామారావు, పెనుమజ్జి విష్ణుమూర్తి, కొల్ల కృష్ణ, శిమ్మ సాంబశివరావు, కింతలి చిరంజీవి, సవర అనపయ్య, రెడ్డి సీతారాం, ఈగల చిన్నారావు, పొన్నాన ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.



పాతపట్నం: అంతరాబలో వేతనదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



ఆమదాలవలస రూరల్: గోపీనగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



పాతపట్నం: సరాలిలో ఉపాధి హామీ వేతనదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



అడ్డూరిపేటలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



ఎల్.ఎన్.పేట: మురగడలోవలో ప్రచారం నిర్వహిస్తున్న రెడ్డి ఓంశ్రీకృష్ణ

అభివృద్ధికి పట్టం కట్టండి



పొందూరు: గోకర్ణపల్లిలో చైతన్య రథంపై నుంచి మాట్లాడుతున్న తమ్మినేని సీతారాం



పొందూరు: గోకర్ణపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న తమ్మినేని సీతారాం, పార్టీ శ్రేణులు

పొందూరు: ప్రజలే నా స్టార్ కాంపైనర్లు, మీకు, మీ కుటుంబానికి మేలు జరిగితే ప్రచారం చేయడంతోపాటు ఓటేయ్యండని అడుగుతున్న ఏకైన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని ఆమదాలవలస వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. గోకర్ణపల్లి, తాడివలస, గంగ్రేడు గ్రామాల్లో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలంతా ఎన్నికల సంగ్రామానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఈ ఎన్నికలు పేదవాడికీ, పెత్తందారులకు మధ్య జరుగుతున్నాయన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి గెలిస్తే పేదవాడు విజయం సాధించినట్లేనన్నారు. సంక్షేమ పథకాల లబ్ధిని, అభివృద్ధిని అడ్డుకునేందుకు ప్రయత్నించిన వారంతా ఓటు అడిగేందుకు వస్తే బుద్ధి చెప్పాలన్నారు. సంక్షేమ పథకాలన్నీ నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోకే జమచేశామన్నారు. ఈ కార్యక్రమంలో కాళింగ కార్పొరేషన్ చైర్మన్ దుంపల లక్ష్మణరావు (రామారావు), ఎంపీపీ కిల్లి ఉషారాణి, జెడ్పీటీసీ సభ్యుడు లోలుగు కాంతారావు, చింతాడ రవికుమార్, పార్టీ మండల అధ్యక్షుడు పప్పల రమేష్‌కుమార్, పీఏసీఎస్ అధ్యక్షుడు కొంచాడ రమణమూర్తి, ఏఎంసీ చైర్మన్ బీఎల్ సునీల్, వండాన వెంకటరావు, సర్పంచ్ చింతాడ మాధురి, చింతాడ ప్రసాదరావు, రేగిడి లక్ష్మి, పప్పల రాధాకృష్ణ, గాడు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



పాతపట్నం: పాతపట్నం నీలమణిదుర్గ ఆలయం వద్ద బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు



పొందూరు: గోకర్ణపల్లిలో రోడ్‌షోలో పాల్గొన్న పార్టీ శ్రేణులు, గ్రామస్తులు



పాతపట్నం: జంగిలి బొంతులో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

అడుగడుగునా.. ఘన స్వాగతం

పాతపట్నం: ఎన్నికల ప్రచారంలో భాగంగా పాతపట్నం మండలంలోని 19 గ్రామాల్లో శనివారం సాయంత్రం వైఎస్సార్‌సీపీ శ్రేణులు బైక్ ర్యాలీ నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలిరావడంతో పాతపట్నంలో సందడి వాతవరణం నెలకొంది. నీలమణి దుర్గ ఆలయం వద్ద బైక్ ర్యాలీ ప్రారంభించారు. పాతపట్నం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రెడ్డి శాంతికి పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. జై జగన్ నినాదాలతో మండలంలోని పాతపట్నం నుంచి బూరగాం, కాగువాడ, కొరసవాడ, సీది కూడలి మీదుగా తామర, సీది, పాశీగంగుపేట, చంద్రయ్యపేట, సోద, సున్నాపురం, బైదలాపురం కూడలి, రామకృష్ణాపురం, చాకిపల్లి, ఏ.ఎస్.కవిటి, అనంతగిరి, ఆర్.ఎల్.పురం, రొంపివలస, రోమదల మీదుగా ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమ పథకాలు మళ్లీ కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎంగా గెలిపించాలన్నారు. ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి ఎమ్మెల్యేగా తనను, శ్రీకాకుళం ఎంపీగా పేరాడ తిలక్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తనయులు శ్రావణ్ ఓం శ్రీకృష్ణ, జెడ్పీటీసీ సభ్యురాలు లింగాల ఉషారాణి, పీఏసీఎస్ అధ్యక్షుడు ఎం.శ్యామ్‌సుందరరావు, పార్టీ మండల అధ్యక్షుడు ఎస్.ప్రదీప్, మండల సచివాలయ కన్వీనర్ వై.సూర్యం, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో పలువురి చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పాతపట్నం: మండలంలోని బూరగాం గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్‌సీపీలోకి చేరారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి సమక్షంలో శనివారం చేరారు. బూరగాంకు చెందిన 15 కుటుంబాలవారు వైఎస్సార్‌సీపీలోకి చేరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై పార్టీలో చేరామని గిరిజనులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు ప్రహాల్లాద పుల్లాయ్, రాము తదితరులు పాల్గొన్నారు.

కొలతల ప్రకారం పనులు చేయాలి

మెళియాపుట్టి: ప్రభుత్వం నిర్దేశించిన కొలతల ప్రకారం ఉపాధి వేతనదారులు పనులు చేయాలని డ్వామా పీడీ జీవీ చిట్టిరాజు సూచించారు. మండలంలోని సిరియాఖండి పంచాయతీ మాకనపల్లిలో జరుగుతున్న ఉపాధి పనులను శనివారం పరిశీలించారు. రెండు పూటలా పనులు చేయాలన్నారు. పనులు చేస్తున్న సమయంలో వేసవి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఏపీఓ రవి, క్షేత్ర సహాయకులు జగదీశ్వరరావు ఉన్నారు.



వేతనదారులతో మాట్లాడుతున్న పీడీ చిట్టిరాజు